నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

ఆదివారం 5 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 5, 2023

PEDDAPALLI

పేజీలు : 12
PAGES


## మరోసారి అధినేత



- ఈ నెల 13 నుంచి సీఎం కేసీఆర్ రెండో విడుత ప్రచారం
- 17 నుంచి ఉమ్మడి జిల్లాలో మరో ఏడు చోట్ల ప్రజా ఆశీర్వాద సభలు
- 7న మంథని, పెద్దపల్లిలో..

బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ మరోసారి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రజా ఆశీర్వాద సభలకు రానున్నారు. ఈ నెల 13 నుంచి రెండో విడుత ప్రచారానికి శ్రీకారం చుడుతున్న ఆయన, 17వ తేదీ నుంచి ఏడు చోట్ల సభల్లో పాల్గొననున్నారు. 17న కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్, 20న మానకొండూర్, 24న రామగుండం, 26న జగిత్యాల, వేములవాడలో సభలకు హాజరుకానున్నారు. కాగా, మొదటి విడుతకు సంబంధించి గత నెల 15న హుస్నాబాద్, 17న సిరిసిల్ల, ఈ నెల 2న ధర్మపురి, 3న కోరుట్లలో హాజరు కాగా, ఈ నెల 7న పెద్దపల్లి, మంథనిలో జరిగే సభలో పాల్గొననున్నారు.

- కరీంనగర్, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)





గొల్లపల్లి: రాఘవపట్నం ప్రజాఆశీర్వాద యాత్రలో మంత్రి కొప్పుల ఈశ్వర్ స్వాగతం పలుకుతున్న మహిళలు



జ్యోతినగర్: బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి ప్రజా అంకితయాత్ర సభలో నినదిస్తున్న మహిళలు



..మధ్యపేజీలో

# గడపగడపకూ..

## ప్రచారంలో హోరెత్తిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు

- దూసుకుపోతున్న గులాబీ శ్రేణులు
- మంథనిలో పుట్ట మధూకర్
- సుల్తానాబాద్ మండలం నీరుకుల్లలో దాసరి మనోహర్‌రెడ్డి
- రామగుండంలో కోరుకంటి చందర్
- నీరాజనం పడుతున్న జనాలు



బీఆర్ఎస్ అభ్యర్థులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. ప్రత్యర్థి పార్టీలకు అందని విధంగా దూసుకుపోతున్నారు. ఎక్కడ చూసినా జనం నీరాజనం పడుతున్నారు. ఒక పక్క నామినేషన్ల పర్వం ప్రారంభమైనప్పటికీ కొన్ని పార్టీలు ఇంకా తమ అభ్యర్థులను కూడా ప్రకటించని పరిస్థితుల్లో ఉండగా, బీఆర్ఎస్ అభ్యర్థులు నిత్యం జనంలోనే ఉంటూ వారి మన్ననలు పొందే ప్రయత్నంలో ఉన్నారు. శనివారం పెద్దపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి సుల్తానాబాద్ మండలం నీరుకుళ్లలో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. రామగుండం అభ్యర్థి కోరుకంటి చందర్ గోదావరిఖనిలోని నిర్వహించిన కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనాల్లో పాల్గొన్నారు. మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మంథని అభ్యర్థి పుట్ట మధూకర్ పట్టణంలోని బోయినిపేట, దుబ్బగూడెం, తెనుగువాడ, గొల్లగూడెం ఏరియాల్లో పర్యటించి, తనను భారీ మెజార్టీతో మద్దతు కూడగడుతున్నారు. అలాగే అభ్యర్థుల తరఫున కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు కూడా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను, ఆ పార్టీ ఇచ్చిన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తున్నారు.

- పెద్దపల్లి, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ)



సుల్తానాబాద్ రూరల్ : నీరుకుళ్లలో వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

గోదావరిఖని: పార్టీలో చేరుతున్న కౌటంబాబుకు కండువా కప్పి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్

## అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యం

- మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి
- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్
- పలు కుల సంఘాలతో ఆత్మీయ సమ్మేళనాలు
- బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

.. 12లో

.. 12లో

## మీ బిడ్డగా వస్తున్నా..ఆశీర్వదించండి



మంథని: గొల్లగూడెంలో చిన్నారిని ముద్దాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

- నా హయాంలోనే మంథని ప్రగతి
- నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా
- అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందిస్తా
- కాంగ్రెస్‌కు ఓటేస్తే అంధకారమే
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- పట్టణంలో విస్తృత ప్రచారం

## అభివృద్ధిని చూసి ఆదరించండి

- పెద్దపల్లి గడ్డపై గులాబీ జెండాను ఎగురవేయాలి
- కాంగ్రెస్ నేతల మాటలు నమ్మి నట్టేట మునగద్దు
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరికల జోరు
- సుల్తానాబాద్ మండలంలో నీరుకుళ్లలో ప్రచారం

.. 12లో